ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 04.08.2025 సమయం 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా చేపట్టిన పలు సంస్కరణలతో లైఫ్ సైన్సెస్ తెలంగాణ ఒక చారిత్రక మైలు రాయిగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
2. బి.సి రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రత్యేక రైలులో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.
3. జాతీయ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతగానో కృషి చేశారని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.
4. విద్యా, ఉపాధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

తెలంగాణ లైఫ్ సైన్సెస్

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే చేసిన ప్రయత్నాల ఫలితంగానే ఈ రోజు హైదరాబాద్ నగరం ప్రపంచ స్థాయి గ్లోబల్ జీసీసీ రాజధానిగా ఎదిగిందన్నారు. ఇది Telangana Rising 2047 దిశగా మేము వేసిన మరొక ముఖ్యమైన అడుగని అన్నారు. ఎలీ లిల్లీ (Eli Lilly) గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉదయం మాట్లాడారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధి, దృష్టికోణం, కృషి ఫలితంగానే ఎలీ లిల్లీ (Eli Lilly) గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ స్థాపన సాధ్యమైందని, ఈ విజయం సాధించడంలో అహర్నిశలు శ్రమించిన IT శాక మంత్రి శ్రీధర్ బాబు, ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేష్ రంజన్ పాలుపంచుకున్న అధికారులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.

PONNAM PRABHAKAR

రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం కోసం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తరహాలోనే ఉద్యమిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఉదయం కరీంనగర్ కేంద్రంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి రాష్ట్ర కాంగ్రెస్ బీసీ నేతలతో కలిసి ప్రత్యేక రైలులో ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...బలహీనవర్గాల అభ్యున్నతి కోసం చేస్తున్న ఈ పోరాటంలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొని తమ మద్దతును ఇవ్వాలన్నారు. రాష్ట్రపతి వద్ద ఉన్న బీసీ బిల్లును వెంటనే ఆమోదింప చేయాలని కేంద్రాన్ని కోరారు. ప్రత్యేక రైలులో కార్యకర్తలతో కలిసి ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మరో మంత్రి వాకిటి శ్రీహరి తదితరులు ఉన్నారు.

( PTC KRNR & MALKAJIGIRI)

CABINET MEETING

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇవాళ మధ్యాహ్నం క్యాబినెట్ సమావేశం కానుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక, బీసీ రిజర్వేషన్ల అంశాలపై చర్చించనున్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసిన ఐఏఎస్ అధికారుల కమిటీ సూచనల పై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్ల అంశంపై ఢిల్లీ స్థాయిలో ప్రక్రియ చేపట్టనున్న కార్యక్రమాలపై కూడా చర్చ జరగనుంది.

(DESK)

SANGAREDDY

జాతీయ సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతగానో కృషి చేశారని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు గీతాం డీమ్డ్ యూనివర్సిటీ లో నిర్వహించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్, రైతులు, చంపారన్ నుండి చిత్రకూట్ వరకు అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే జాతీయ ఐక్యత సదస్సును గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ , దేశంలోని 562 సంస్థానాలను కలిపిన ఘనత పటేల్ కు దక్కుతుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితోసే మహాత్మా గాంధీ చంపారాన్ ఉద్యమం చేపట్టారన్నారు.

(బైట్ – గవర్నర్)

(PTC)

NLG - KOMATIREDDY

విద్య ,ఉపాధిలో తెలంగాణ ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్నదే తమ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. నల్గొండ లో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి మంత్రి ఈ ఉదయం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 వేల కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను నిర్మించనున్నట్లు తెలిపారు.

(PTC)

NIRMAL

కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులకు, అన్నివర్గాల లబ్దిదారులకు ఉపశమనం కల్పిస్తుందని నిర్మల్ జిల్లాకు చెందిన రైతు మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆయన ఈ రోజు ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడారు. పీఎం కిసాన్ పథకం ద్వారా తన ఖాతాలో జమ అయిన 2 వేల రూపాయలతో నానో యూరియా కొనుగోలు చేసి పంటలకు స్ప్రే చేయించానని సంతోషం వ్యక్తం చేశారు.

(బైట్ - నిర్మల్ రైతు మధుసూదన్ రెడ్డి)

(PTC)

KTR

రాష్ట్రంలో యూరియా కొరతను అధిగమించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. యూరియా కోసం వరి నాట్లు వేసుకున్న సుమారు 70 లక్షల మంది రైతులు ఎదురుచూస్తున్నారని x వేదికగా తెలియచేశారు. అవసరమైన మేరకు యూరియా సరఫరా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కష్టాలతో రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా అనేక చర్యలు చేపట్టినట్లు వివరించారు.

(DESK)

MULUGU

ములుగు జిల్లాలో విష జ్వరాలు, అంటువ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉన్నామని జిల్లా వైద్యాధికారి డా.గోపాలరావు తెలిపారు. వర్షాల కారణంగా ముంపు ప్రాంతాల గర్భిణీ స్త్రీల చికిత్సలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే అనుకూల ప్రదేశానికి తరలించామని చెప్పారు.

(PTC)

CM – SHIBU SOREN

ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి సిబు సోరెన్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు తీవ్ర సంతాపం , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. పేదలు, అణగారిన, గిరజన వర్గాల సాధికారత కోసం శిబు సొరెన్ ఎంతగానో కృషి చేశారని సంతాప సందేశాల్లో పేర్కొన్నారు.

(DESK)

SIRCILLA

కేంద్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలు, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన మహిళ రైతు భారతి రెడ్డి చెప్పారు. మా ఆకాశవాణి ప్రతినిధితో ఆమె మాట్లాడుతూ... ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చిన డబ్బు తమ పంట పెట్టుబడులకు దోహదపడుతుందన్నారు. ఇందుకుగాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

(బైట్...రైతు భారతి రెడ్డి)

(PTC)

RAINS

రాష్ట్రంలో  ఈ రోజు నుండి మూడు, నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ వర్షాలు ఉరుములు, మెరుపులతో కూడి ఉంటాయని, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్, హైదరాబాద్ జిల్లాల్లో ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉదని తెలియచేసింది.

(DESK)

ASIFABAD

తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆసిఫాబాద్ జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ... శిశువు జన్మించిన గంటలోపు తల్లి ముర్రుపాలు తాగిస్తే చిన్నారుల ఎదుగుదల, రోగ నిరోధక శక్తి పెంపొందుతాయన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఇతర సిబ్బందితో కలిసి వారోత్సవాల పోస్టర్ విడుదల చేశారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 7వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు

(బైట్...ఆసిఫాబాద్ జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్)

(PTC)